# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 39
26-9-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


# పీపాలద్వారా నెల్లూరుకు నీటి సరఫరా!



చిత్రంలో పైవరస– నీటి పీపాలతో వచ్చిన ట్రాక్టరును బిందెలతో చుట్టుముట్టిన స్త్రీలు– క్రింది వరుస– పీపాలను నీటితో నింపుకొంటున్న ట్రాక్టర్ల బారు.

నెల్లూరుకు జలదేవత కరుణ ఇంకా లభించలేదు; ఔమరాశిని వడిమంచి తప్పించుకునే ఉపాయం దొరకలేదు; గత వారంకంటే నీటికటకట పెరిగిందే తప్ప, తగ్గలేదు.

ఎటువంటి నెల్లూరుకు ఎటువంటి కష్టాలు? వెనుకా ముందు శత సంవత్సరాల జాడల, మనకు తెలిసిన చరిత్రలో ఇంతటి దుర్గతి ఎప్పుడూ లేదు; త్రాగేనీళ్ల కోసం తంటాలు పడవలసిన కలికాలం దాపురిస్తుందని ఎవరూ ఊహించలేదు. అయితే, చరిత్ర ఎరుగని ఈ అపత్కాలంలో పౌరులను ఆదుకోవడానికి అధికార యంత్రాంగం మాత్రం అద్భుత కృషి చేస్తూంది!

విశ్వనాథక్రౌతులవారి వరుణయజ్ఞం ఫలించిందో, లేక వరుణదేవుడు నీళ్ళకోసం మనమెంత కడగండ్లు అనుభవిస్తున్నామో చూడడానికి చుట్టపు చూపుగా వచ్చాడో తెలియదుగాని ఈ వారంలో రెండురోజులు మంచివానలే కర్డాయి. కాని ఏం లాభం? ఈ వానవల్ల మునిసిపల్ నీటి సరఫరాలో మెరుగులేదు; బావుల్లో కొత్తఊటా లేదు! జోరున కురుస్తున్న జడివానలో, బిందె చేతపట్టుకొని పీపాల ట్రాక్టరుకోసం జనం ఎదురు చూసిన సన్నివేశాలూ వుండినాయి.

అధికారులు నెల్లూరుకు పీపాలద్వారా నీళ్లు తోలుకోవాల్సిన ప్రారబ్ధం ప్రాప్తించింది. ఇంతటి నీటికటకటలో కూడా టౌనులో పౌరుల హాహాకారాలు పెద్దగా వినిపించడంలేదంటే అందుకు కారణం పీపాలంద్లే. దాదాపు పాతిక ట్రాక్టర్లు రాత్రిపగలు తెరతెరపి లేకుండా నీళ్ళు తోలు

### కలెక్టర్ జన్నత్‌హుసేన్ అద్భుత కృషి

న్నాయి; దాహంతో అర్రుకొనిపోతున్న జనం గొంతుకలు తడుపుతున్నాయి.

పీపా ఖాద్దేగాదు నీటికి సంబంధించిన ప్రతి కార్యక్రమమూ "యుద్ధ ప్రాతిపదిక" పైనే జరుగుతూంది; అవి జరుగుతున్నాయనడంకన్నా, కలెక్టర్ శ్రీ జన్నత్‌హుస్సేన్ జరిపిస్తున్నారనడం నిజం. నెల్లూరీయుడు కాకపోయినా, నెల్లూరుకు నీటికరువు ఏర్పడిందంటే అందరు నెల్లూరీయులకు వచ్చినట్లే ఆయ

—కొరవ 7వ పేజీలో

# అంజయ్యకు ఆశ చావలేదు!

"ఒక్కసారి మంత్రినయ్యి ...." అని సాహసివారి పెద్దమనిషి ఎవరో చెప్పిన మాట బ్రహ్మంగారి మఠంవలెనే వుంది! ఒకసారి మంత్రిత్వపు రుచి మరిగితే జీవితాంతం ప్రాణం దానిమీద కొట్టుకలాడుతుంది. దీనికి పార్టీలు, వ్యక్తులలో ఎవ్వరూ మినహాయింపుకారు!

పాపం, ముఖ్యమంత్రిత్వం చేస్తుండిన 'ఏర్‌బస్' అంజయ్యగారిని అకస్మాత్తుగా పూడబెరికారు. పరిపాలన ఎట్లున్నా, ఏవో తెలుగు-ఉర్దూ మాటల కలగాపులగం చేసి తన స్వంతభాషలో ఛలోక్తులు విసురుతూ నవ్వుతూ నవ్విస్తూ అట్లా కాలం నెట్టుకుంటూ పోతుండిన అంజయ్యకు అపదచ్యుతి అశనిపాతంలాంటిదే అయింది. తర్వాత రాజ్యసభ సభ్యత్వం, కేంద్రంలో కార్మికమంత్రిత్వం లభించి ద్విగుణీకృతోత్సాహులై వుండిన అంజయ్యను రాజీవ్‌గాంధీ దెబ్బతీశారు; మంత్రిత్వం పెరికేసి అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిని చేశారు. పని, పనలేనిపదవి అది. ప్రకటనలిచ్చుకోవడంతప్ప ఇంకేమీ లేదు. ఆ నిరుద్యోగ విరహాన్ని అంజయ్య భరించలేకుండా వున్నారంటారు.

### కేంద్రంలో మంత్రిత్వమో- రాష్ట్రంలో కాంగ్రెస్ అధ్యక్షతో?


అమర్త్య ఆయన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఆకాంక్షిస్తున్నారన్నారు. అది రాలేదు. రాజీవ్‌గాంధీ మరోమారు మంత్రివర్గాన్ని విస్తరించబోతున్నారనేసరికి అంజయ్యగారికి ఇప్పుడు మంత్రిత్వంమీద గాలి మళ్ళిందట. దానికోసం తీవ్రంగా ప్రయత్నించుకొంటున్నారని రాజకీయవర్గాలలో వినిపిస్తున్నది. మంత్రిత్వం కాకుంటే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతైనను ఇవ్వవలసిందిగా ఆయన బేరం పెట్టవచ్చునంటారు.

వెంగళరావుగారు అధ్యక్షులుగా వున్నంతవరకు ఆ పదవి ఖాళీకాదుగా, మరొకరికెట్లా ఇస్తారు? వెంగళరావుగారికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతమీద మొదటున్న మోజు ఇప్పుడులేదంటారు. తన నాయకత్వాన్ని శిరసావహించేవారు లేక

—కొరవ 7వ పేజీలో


జె. వి. ఫైనాన్స్ కంపెనీ
24/423-ఎ, కాంతినగర్, నెల్లూరు-524 003
ఫోన్: 3470 3270
ఈ క్రింద వివరించిన మోటార్ సైకిల్స్ మా వద్ద అమ్మకము నకు వున్నవి రాజ్‌దూత్ (సూపర్ డీలక్స్) 1985 మోడల్
ఎజ్‌డి. (క్లాసిక్) 1983 మోడల్
వివరములకు మాతో సంప్రదించండి.
జె. హర్షారెడ్డి
మేనేజింగ్ పార్టనర్

గవర్నమెంటు ఐ.టి ఐ.లో సీట్లు రానివారికి
అవకాశం
గవర్నమెంటు ఐ.టి.ఐ.లో సీట్లురాని విద్యార్థులకు డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఫిట్టరు కోర్సులలో సీట్లు మా ఐ.టి.ఐ.లో యిస్తాము. గవర్నమెంటు ఐ.టి.ఐ.లో ఫిట్టరు, డ్రాఫ్ట్స్‌మెన్ సివిలుకి అప్లయి చేయక పోయినా పర్వాలేదు. గవర్నమెంటువారు నిర్ణయించిన ప్రకారము ఫీజులు. వెంటనే వచ్చి చేరండి సీట్లు కొద్దిగా వున్నవి.
శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ
బారకాసు-నెలూరు.

సాటిలేని మేటి
ECtv

ఇప్పుడు పూర్తిసర్వీసు సదుపాయాలతో నెల్లూరు టౌనులో మావద్ద లభిస్తున్నది.
AVAILABLE THE FAMOUS PORTABLE ECTV
Authorised Sales & Service Dealers
గాయత్రి ఎలక్ట్రానిక్స్
సూపర్‌మార్కెట్ దగ్గర
17/129, ట్రంకురోడ్డు
నెల్లూరు.
ఫోన్: 6273.
గాయత్రి ఎలక్ట్రానిక్స్
8, జి. వి. యస్. ఆర్. కాంప్లెక్స్
పాత నెహ్రూ మున్సిపల్
మద్రాసు బస్టాండు దగ్గర
నెల్లూరు-524 003

